కర్నూలు । నంద్యాల
వార్త
13 ఫిబ్రవరి 2023 సోమవారం పేజీలు 4

# ముఖ్యమంత్రి టూరిస్టు పోలీస్‌కు శ్రీకారం.. నిరంతరం నిఘా..!

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో గల నల్లమల అడవి ప్రాంతంలో ఉండే ప్రముఖ పుణ్యక్షేత్రం , మహానంది, అహోబిలం నరసింహాస్వామి దేవస్థాన పర్యాటక ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ టూరిస్టు విభాగానికి శ్రీకారం చుట్టారని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి వర్చువల్‌గా విడియో కాన్ఫరెన్స్ అన్‌లైన్ ప్రారంభించడం జరుగుతుందని ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిస్టు పోలీస్ అనే సేవా విభాగాన్ని పనితీరుపై ఆయన తెలిపారు. సుదూరు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, సందర్శకులు ప్రజల రక్షణ మార్గనిర్దేశం, ఆంధ్రప్రదేశ్ టూరిస్టు పోలీస్ విధానం ద్వారా ఈవ్‌టీజింగ్‌ను అరికట్టవచ్చన్నారు. దొంగతనాలు జరగకుండా చూడడంతో పాటు జరిగిన వెంటనే సంఘటనపై తగిన విధంగా ఫిర్యాదు చేయడానికి ఏర్పాటు ఉంటుందన్నారు. దైవదర్శనానికి వచ్చిన భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలతో పాటు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందన్నారు. దేవాదాయశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తోడ్పడుతుందన్నారు. 24/7 నిరంతరం నిఘా ఉండేలా ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు. సందర్శకులు, ప్రజలు ఆంధ్రప్రదేశ్ టూరిస్టు పోలీస్ అనే సేవా విభాగాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఎస్‌బి సిఐ దస్తగిరి బాబు, నంద్యాల తాలూక రూరల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, మహానంది ఎస్‌ఐ నాగార్జునరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీ బలోపేతానికి..
# కృషి చేయండి

**: డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**

**బేతంచెర్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతిఒక్క టీడీపీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం కౌన్సిలర్ ఆదిలక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, రాఘవరెడ్డి, తిరుమలేష్ చౌదరిలతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి టీడీపీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపిలో జనతంత్ర లేదు.. అంతా ధనతంత్రనే..!

**ఆంధ్రప్రదేశ్‌లో ధనతంత్ర పాలన కొనసాగుతుందని ఎక్కడ కూడా జనతంత్ర అనేది కనిపించడం లేదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. కాబట్టి ఏపి ప్రజలు బిజెపికి మద్దతిస్తే జనతంత్రమైన పాలన అందించి చూపుతామన్నారు. కేంద్రబడ్జెట్‌పై రాయలసీమ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అధ్యక్షతన కర్నూలు మౌర్యాఇన్‌లో జరిగిన ఈ సదస్సునుద్దేశించి మంత్రి మాట్లాడారు. జనరంజకమైన బడ్జెట్‌ను ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతిపక్షాల వాదనలు అర్థరహితమని తెలిపారు.**



**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** అలాగే ఏపి అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారంపై మాట్లాడారు. ఏపికి కేంద్రబడ్జెట్‌లో రూ.42వేల కోట్లు కేటాయించామని గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదన్నారు. ఏపిలో స్పెషల్ స్టేటస్ పేరు లేకపోయినా రూ.48వేల కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే రూ.68వేల కోట్లతో రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఎయిమ్స్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కర్నూలులో డిఆర్‌డిఓకి రూ.3వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఏ అభివృద్ధి విషయమైనా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన తరవాతనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టత ఇచ్చారు. నేడు ప్రపంచంలో చాలా దేశాలు దివాళా దిశగా నడుస్తున్నాయని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయన్నారు. అయితే భారత్ మాత్రం ఆర్థిక మాంద్యంను ఎదుర్కొని నిలదొక్కుకుంటుందన్నారు. అదేవిధంగా బిజెపి నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం లక్షలాది ఇళ్లు కట్టించిందని ప్రభుత్వం వాటిని లబ్దిదారులకి ఇస్తే బిజెపి ప్రభుత్వం మరికొన్ని ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. వాటర్, రోడ్లు, రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని జీతాలకు వాడుకుంటోందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి దాదాపు రూ.70వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోకుండ స్పెషల్ స్టేటస్ ఇష్యూను తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్‌కు బదులుగా ఇన్‌డైరెక్ట్‌గా కేంద్రం పలు అబివృద్ధి పనులకు భారీగా నిధులు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం లేదని దీనివల్ల ఆ ఫండ్స్ వెనక్కి వెళుతున్నాయన్నారు. కొందరి నాయకుల వల్ల కర్నూలు శివారులోని రైల్వే రీ హ్యాబిటేషన్ పనులకు ఆటంకం కలిగిందని దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతున్నారని టీజీ తెలిపారు. ఈ సదస్సులో బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• వివరాలు 2లో

# ఎవడ్రా డాక్టర్..!



**పెద్ద ఆసుపత్రిలో.. పోలీసుల హల్.. చల్..!**

- ఆక్సిడెంట్ కేసులో పోస్టుమార్టం వద్దని హడావిడి
- కుదరదన్న వైద్యులపై ఆగ్రహం
- చివరకు పోస్టుమార్టం లేకుండానే బాడీ తరలించేయత్నం..

**ఎవడ్రా డాక్టర్.. మాకే ఎదురు చెప్తారా అంటూ పెద్ద ఆసుపత్రిలో ఆదివారం సాయంత్రం హంగామా జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేద్దామని అక్కడివారు అనుకుని హల్చల్ చేసేదేవరా.. అని చూస్తే వారు పోలీసుల కావడంతో ముక్కున వేలేసుకున్నారు. పోలీసులు ఇలా పదిమంది ముందు దురుసుగా వ్యవహరిస్తే... పోలీస్ శాఖ పరువు ఏమవుతుందో అన్న కనీసం విజ్ఞత లేకపోవడం విమర్శలకు దారి తీసింది. రోడ్ యాక్సిడెంట్ కేసులో గాయపడిన వ్యక్తిని కర్నూలు ఆసు పత్రిలో చేర్పించారు అతడు కోలు కోలేక మృతి చెందాడు. పోస్టుమార్టం చేయాలంటే ఒక రోజు సమయం పడుతుంది. అంతవరకు ఆగే ఓపిక లేని ఒక పోలీస్ ఇన్స్‌పెక్టర్ అధికార దుర్వినిగం చేశారు.**

**కర్నూలు, ఫిబ్రవరి 12, ప్రబాతవార్త :** అనంతపురం జిల్లాకు చెందిన జయరాం అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అనంతపురంలోని వేర్వేరు ఆసుపత్రుల్లో అతనికి చికిత్స ఇప్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలుకు తరలించారు. కర్నూలు సర్వజన వైద్యశాలలో రెండు రోజుల క్రితం అడ్మిట్ చేశారు. అక్కడ వైద్యులు ఆయనను ఏఎంసి విభాగంలో ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు నుంచి ఐదు గంటల మధ్యలో అతను కోలుకోలేక మృతి చెందాడు. సాయంత్రం కావడంతో పోస్టుమార్టం చేయరు. మరుసటి రోజు పోస్టుమార్టం చేయించుకుని వారి స్వగ్రామానికి తీసుకెళ్లేసరికి సాయంత్రం అవుతుంది. సాయంత్రం అయితే అక్కడ అంత్యక్రియలు చేసే అవకాశం తక్కువ. దీంతో శవాన్ని పోస్టుమార్టం లేకుండా వెంటనే ఇవ్వాలని వారు అడిగారు. అలాంటి అవకాశం లేదని ఏఎంసీ వైద్యులు తేల్చి చెప్పారు. దీంతో మృతుని సమీప బంధువు అయినా కర్నూలు నగర పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్ సిఐ హాస్పిటల్ కి వచ్చాడు. చట్టం మాకే చెప్తారా... మేమే చెప్తున్నాము కదా... బాడీ ఇవ్వటానికి మీకేంటి అభ్యంతరం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారు తమ పరిధి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వస్తుంది కావున వారిని పిలిపించండి అని కోరారు. వెంటనే సదరు ఇన్స్పెక్టర్ త్రీటౌన్ పోలీసులకు ఫోన్ చేశారు. అక్కడి నుండి ఒక ఎస్సై వచ్చాడు. ఎస్సైకి ఇష్టం ఉన్నా లేకపోయినా ఇన్స్పెక్టర్‌కు మద్దతుగా ఆస్పత్రి వర్గాలపై చిందులేశారు. ఏఎంసీలో వైద్యులు కూర్చునే సీట్లో నుంచి వారిని లేపి సదర్ ఇన్స్పెక్టర్ కూర్చుని వైద్యులను దబాయించారు. మీ సొమ్మేం పోతది మా బంధువు.. కేసు చూసేది పోలీసులమే మేము తీసుకెళ్తామంటే మీరు ఎందుకు అడ్డు చెబుతారు అంటూ ఒక రేంజ్ లో మందలించాడు. వారు ఏం చెప్పాలో తెలియక మా ఇన్చార్జి లేదు. కావున క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌తో చెప్పించండి అంటూ తప్పించుకున్నారు. సిబ్బంది క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌ను పోలీసు సిబ్బంది క్యాజువాలీటీ డాక్టర్‌ను అడిగారు. ఆయన కుదరదు అన్నారు. ఇంతలో అక్కడికి వచ్చిన ఇన్స్పెక్టర్ గట్టిగా కేకలు వేసినట్లు ఆస్పత్రి వర్గాలు చర్చించుకుంటున్నారు. చట్టాన్ని కాపాడేది మేమే అందునా చనిపోయిన వ్యక్తి తమ బంధువే కావున రూల్స్ మేము చూసుకుంటాం.. బాడీ ఇచ్చేయాలంటూ తన పోలీస్ పరిభాషలో సీఎంఓను అడిగాడు. ఆయన కుదరదని చెప్పడంతో పాటు అక్కడి నుండి జారుకున్నాడు. ఈ విషయం చాలా సేపు ఆసుపత్రిలో హంగామాతో దారితీసింది. పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది మొత్తం మీద తాము చట్టానికి అతీతులమన్న కోణంలో కొందరు పోలీసులు వ్యవహరించడం ఇబ్బంది కరంగా ఉందని వైద్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు సైతం పోలీస్ పక్షపాత ధోరణి చూపకుండా వాస్తవ విచారణ జరిపించాలని కోరుతున్నారు.



• వివరాలు 2లో

# భృంగి వాహనంపై దర్శనమిచ్చిన శ్రీస్వామిఅమ్మవార్లు..!



**శ్రీశైలంప్రాజేక్టు, పిబ్రవరి12, ప్రబాతవార్త :** మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవ నాడైన ఆదివారం శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కలా్యణ కోసం జపాలు, పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరపించబడుతున్నాయి. ఈబ్రహ్మోత్స వాలలో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా ఆదివారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు భృంగి వాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత స్వవంలో కోలాటం, చెక్కభజన, రాజబటుల వేషాలు, జాంజ్‌పథక్, జానపద పగటి వేషాలు, గోరవనృత్యం, బుట్ట బోమ్మలు, తప్పెటచిందు బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.



# పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి..!

- నూతన పోలిస్ స్టేషన్ ఏర్పాట్లు పరిశీలన
- భద్రతే ప్రధానంగా సేవలు అందిస్తాం : ఎస్‌పి సిద్దార్ద్ కౌశల్



**మంత్రాలయం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి మంత్రాలయం తరలివచ్చే పర్యాటకుల, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా ఎస్‌పి సిద్దార్థ కౌశల్ అన్నారు. ఆదివారం మంత్రాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న టూరిస్ట్ పోలిస్ స్టేషన్ ప్రారంభోత స్వవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భక్తుల పర్యాటక ప్రాంతాల్లో కియోస్కులు ఏర్పాటు చేస్తామన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కియోస్కల ఏర్పాటును ప్రారంభిస్తారన్నారు. ఆన్‌లైన్ వర్చువల్ విధానంలో వీటినిప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాఘవేంద్రస్వామి దర్శనాలకు వచ్చే భక్తులకు పోలిస్ సేవలు అందుబాటులో ఉంటాయని సెలవిచ్చారు. వేసవి సెలవులు వస్తున్నందున రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, బీచ్‌లు, హిల్ స్టేషన్‌లు, ఆహ్లాదాన్ని పంచే ప్రాంతాలు, ప్రాచీన కట్టడాలు, చారిత్రాత్మక ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పండుగలు, పర్వదినాలు, సెలవు రోజుల్లో పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. పర్యాటకుల స మస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఈ టూరిస్ట్ విధానం సమర్థంగా అమలు కానుందన్నారు. పర్యాటక ప్రాంతాల సమాచారాన్ని బ్రోచర్ల రూపంలో అందుబాటులో ఉంచుతామన్నారు. భక్తుల భద్రతే ప్రధానంగా అన్ని చోట్ల ఏర్పాటు చేసిన కియోస్కలను ఆరుగురు పోలీసులతో 24 గంటలు సేవలు అందిస్తామన్నారు. నదులలో దూకటం, దిగడం వంటి ఘటనలపై టూరిస్ట్ పోలీసులు దృష్టి సారిస్తారన్నారు. అనంతరం శ్రీమఠం పరిసరాలను పోలీసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి డి.ప్రసాద్, డిఎస్‌పి వినోద్ కుమార్, సిఐ శ్రీనివాసులు, కమ్యూనికేషన్ సిఐ మనోహర్, ఎస్‌ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్‌బాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కిమ్స్ హాస్పటల్ కర్నూలు అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 176వ జయంతిని పురస్కరించుకొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి కిమ్స్ హాస్పటల్ సంయుక్త అధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో కార్డియాలజి, గైనకాలజి, అర్థోఫెడిక్, జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సి విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంవత స్రరంలో ఒకసారి ఖచి ్చతంగా ఫుల్‌బాడి చెకప్ చేసుకోవాలన్నారు. నిత్యం వ్యాయామం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు.



# శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొట్టు

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి12, ప్రభాతవార్త** శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకోని రెండవరోజు ఆదివారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు వ్యక్తిగతంగా పట్టువస్ర ్తలను సమరి ్పంచారు. ఈ సమర్పణలో బాగంగా ఆలయ రాజగోపురం వద్ద పట్ట వస్త్రాలకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత దేవస్థానం అదికారులు మరియు వైదిక సిబ్బంది మేళాతాళాలతో ఆలయం ప్రవేశం చేసి వేదపండింతులు, అర్చకస్వాముల మంత్రోంచ్చరణలతో వస్త్ర సమర్పణను చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు, ఈఓ లవన్న దంపతులు, సహయ కార్యనిర్వహణాదికారి హరి దాసు, వారితో పాటు మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని గుర్తించడం లేదు..

**– వాల్మీకి బోయ సంఘం నాయకులు,సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు**



**ఆదోని,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని గుర్తించడం లేదని తెలుగు రాష్ట్రాల వాల్మీకి బోయ సంఘం నాయకులు,సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను 100సం॥లుపైబడి దాచిపెట్టాయన్నారు. ఒక బ్రిటీష్ పిహెచ్‌డి రీసెర్చ్ చేయడానికి వస్తే మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్ర బయటకు వచ్చిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జ్యోతిరావు పూలే, షారో మహారాజ్,కబీర్,తమిళనాడు పెరియర్ రామస్వామి,కేరళ నారాయణగురు తదితర ఉద్యమ నాయకుల స్ఫూర్తితోనే అంబేద్కర్ దేశం మొత్తం మీద బ్రాహ్మణీయ సమాజానికి వ్యతిరేకంగా పోరాటం చేసి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగాన్ని దేశంలో వందలసార్లు సవరించడం జరిగిందని అయితే అన్ని రాజకీయ పార్టీలు ఈ సవరణను పెద్ద కులాల వారికే అనుకూలంగా సవరించడం జరిగిందన్నారు. ఈ సవరణతోనే తెలుగు రాష్ట్రాల్లో కొన్ని కులాలకు రాజ్యాంగంలో గుర్తింపు కూడా లేదన్నారు. ఉదాహరణ నీలశికారి,పెద్దబోయ, లంబాడీలు,కాటిపాపులకు ఏ సర్టిఫికేట్ కూడా ఇవ్వడం లేదన్నారు. వెనుకబడిన ఆదిచెంచుల కులాలన్నీ కూడా వాల్మీకి తెగకు సంబంధించిన కులాలన్నారు. నిన్న..మొన్న.. తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకులను ఎస్‌టి జాబితాను పార్లమెంట్‌కు పంపామని తెలంగాణ సిఎం కెసిఆర్ చెబుతున్నాడని ఏపిలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కూడా కమీషన్ పేరుతో కాలయాపన చేస్తున్నాడన్నారు. గతంలోనే తెదేపా ప్రభుత్వం పార్లమెంట్‌కు పంపడం జరిగిందని వాల్మీకుల ఎస్‌టి జాబితా విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ప్రధానంగా ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వాలన్నారు. అలాగే మెజార్టీ ప్రజలు కూడా పార్టీలకు అతీతంగా తనకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారన్నారు. లోకేష్ పాదయాత్రకు, 2024లో జరిగే ఎన్నికలకు వాల్మీకులు ప్రధానంగా అండగా ఉంటామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకులు తెదేపాకు సహకరించాలని కోరారు.

# 14న సిపిఐ బృందం సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన

**- రాయలసీమను కాపాడుకుందాము**



**నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** ఈ నెల 14న ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు సిపిఐ రాష్ట్ర బృందం పర్యటించడం జరుగుతుందని సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాం మూర్తి, రమేష్‌బాబు తెలిపారు. ఆదివారం స్థానిక జైకిసాన్ పార్కులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ఎన్నికల లబ్ది కోసమే భద్ర ప్రాజెక్టుకు నిధులు ఇచ్చారని అయితే దీని వలన రాయలసీమ ప్రాజెక్టులకు తీవ్ర ప్రమాదం ఉందని వీటి పరిశీలన కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామక్రిష్ణ నేతృత్వంలో రాష్ట్ర నేతలు ఓబులేషు, రామచంద్రయ్య, ఆవుల శేఖర్, జగదీష్, రామాంజనేయులు, గిడ్డయ్య, రంగనాయుడు, సాగునీటి ప్రాజెక్టులను సందర్శిస్తారన్నారు. 13న తుంగభద్ర డ్యాం నుండి ప్రారంభమవుతుందని 14న వేదావతి,గుండ్రేవుల,మల్యాల ఎత్తిపోతల, పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, సిద్దేశ్వరం, బానుకచర్ల,వెలుగోడు ప్రాజెక్టులను పరిశీలిస్తారని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కర్ణాటక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ది కోసం రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు సృష్టించే విధంగా ఎగువ భద్రతకు జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించడం దారుణ మైన విషయమన్నారు. ఈ నిర్ణయం వల్ల రాయలసీమ పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం వుందని సీమ ను కాపాడుకుందామని వారు తెలిపారు.ఆల్మట్టి డ్యాం నీటి వాటా కంటే ఎక్కువగా ఎత్తు పెంచే ప్రయత్నం చేస్తోందని దీని వల్ల దిగువ రాష్ట్రానికి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం జరగబో తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దేశ్వరం అలుగు చేపడితేనే ఈ ప్రాంత రైతాంగానికి ఊరట అని దీనిని కాపాడుకునేందుకు 14న రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఓటర్ల జాబితా ప్రచురణ



**చిప్పగిరి,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్థానిక సంస్థల ఓటర్ల జాబితాను నేడు విడుదల చేస్తున్నట్లు ఎంపిడిఓ సుధాకర్‌రాజు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఎంపిటిసి,జడ్‌పిటిసి సభ్యుల కలిగిన జాబితాను జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రచురించబడిందని తెలిపారు. జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం-17నందు వివరాలు నింపి మండల కార్యాలయమునకు లేదా రిటర్నింగ్ అధికారికి,జాయింట్ కలెక్టర్ కర్నూలుకి అందచేయాలన్నారు. జాబితా వివరాల కొరకు మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఐకాన్ బ్రిడ్జి వద్దు బ్రిడ్జి కం బ్యారేజి కావాలి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** సిద్దేశ్వరం వద్ద ఐకాన్ బ్రిడ్జి వద్దని బ్రిడ్జి కం బ్యారేజి కావాలని రాయలసీమ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు ఎమ్మెల్యేలకు, యం.పి.లకు వినతి పత్రాలను అందజేశారు. అందులో భాగంగా నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళగా ఆయన అందుబాటులో లేక పోవడం వలన రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షకూర్‌మియ్యకు అందజేశారు. ఈ సంధర్భంగా కమిటీ నాయకులు తరిగోపుల నాగేశ్వరరావు మాట్లాడుతు అన్నింట నష్టపోయిన రాయలసీమకు న్యాయం జరగాలంటే ఐకాన్ వద్దని బ్రిడ్జి కం బ్యారేజ్ కావాలని దీనిపై స్పందించి ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సీమకు న్యాయం జరిగేలా ఏకం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్‌రెడ్డి, బంగారు వెంకటేశ్వర్లు, గూడూరు శివారెడ్డి, కృష్ణయాదవ్,ఆర్.వి.ఎస్.సీమక్రిష్ణ, గూడూరు రవికుమార్‌రెడ్డి, ఎల్లానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్దాంత భగవద్గీత గ్రంధం శ్రీకృష్ణుని నిజ భావాన్ని తెలియజేస్తుంది




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** త్రైత సిద్దాంత భగవద్గీత గ్రంధం శ్రీకృష్ణుని నిజ భావాన్ని తెలియజేసు ్తందని త్రైత సిద్దాంత ప్రబోధ సేవాసమితి కల్లూరు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సల్కాపురం, నెరవాడ గ్రామాల్లో త్రైత సిద్దాంత భగవద్గీత జ్ఞాన గ్రంధాల ప్రచారం జరిగింది. కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి కల్లూరు కమిటీ అధ్యక్షులు, సభ్యులు పురుశోత్తమ్‌రెడ్డి,నాగభూషణం, ఓబులేసు, సుధాకర్, చైతన్య,హార్ష, ఈశ్వరయ్య, నాగసుంకన్న, నాగభూషణం,శివ, లత, వరలక్ష్మీ మౌలిక తదితరులు పాల్గొని ప్రతిఒక్కరు కర్మయోగం విశిష్టత, త్రైత సిద్దాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని మూడు ఆత్మలు జీవాత్మ, ఆత్మ, పరమాత్మలను గురించి తెలుసుకోవడమే త్రైత సిద్దాంతం అని భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం అనేవి దైవ ధర్మాలు అవి కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి. భగవద్గీతలో ఇమిడి ఉన్నటువంటి త్రైత సిద్దాంతం నేడు మధ్యాత్మ యోగ పురుషుని ద్వారా బహిర్గతం అయిందని ప్రభోద సేవా సమితి అధ్యక్షులు ప్రజలకు తెలిపారు. భగవద్గీతలోని పురషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయంలోని 16,17 శ్లోకాలు త్రైత సిద్దాంతానికి అధారమన్నారు.

# ఐకాన్ బ్రిడ్జి వద్దు బ్రిడ్జి కం బ్యారేజ్ ముద్దు



**ఆత్మకూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** రాయలసీమ రైతాంగాన్ని ఆదుకునేందుకు సిద్దేశ్వరం వద్ద ఐకాన్ బ్రిడ్జి వద్దని బ్రిడ్జి కం బ్యారేజ్‌ను నిర్మించాలని కోరుతు రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతు ఐకాన్ బ్రిడ్జి వద్దని ప్రభుత్వాలపై ఎమ్మెల్యేలు, ఎం.పి.లు ఒత్తిడి తేవాలని కమిటీ నాయకులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు కట్టమేది సుబ్బరాయుడు, జహిరుల్లాఖాన్, శంకర్‌గౌడ్, రామచంద్రారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్దికి కృషి చేస్తా

**– ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** దేవాలయ అభివృద్దికి కృషి చేస్తానని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయానికి రూ.10వేలు విరాళం మరియు శివమాల వేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వైకుంఠం దంపతులు వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో పూర్వ విద్యార్థులు ఆ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. గత కొద్దిరోజుల క్రితం మొట్రు రామాంజనేయులు అనారోగ్యంతో మరణించడం జరిగింది. మొట్రు రామాంజనేయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 పదవ తరగతి విద్యనభ్యసించాడు. తమతో పాటు పాఠశాలలో చదువుకున్న 2003 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మొట్రు రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్బంగా పూర్వ విద్యార్థులు తమవంతుగా రూ.20,016లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రామాంజనేయులు కుటుంబానికి ఎలాంటి సమస్య వచ్చినా మాలో ఏ ఒక్కరికి తెలిపినా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు రామాంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు బొగ్గుల చిన్న,బివియు సురేష్,వీరేష్,మీనుగా లక్ష్మన్న,బొగ్గుల భాష,పిసి లక్ష్మన్న,ఈడిగ చంద్రశేఖర్,గురురాజు, సురేష్,భాష, ఈరన్న,రవీంద్ర,మంగలి నాగరాజు,కాసీం,హసన్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక నిక్షిప్త కేంద్రం ఏర్పాటు



**హొళగుంద,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో జిల్లా గ్రంధాలయ సంస్థ పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ బావ రాఘవేంద్ర,కోగిలతోట గ్రామ సర్పంచ్ గురుపాదమ్మ తనయుడు నాగప్పల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆదివారం వారు మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్,జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్‌ల ఆదేశాల మేరకు కోగిలతోట గ్రామంలో పుస్తక నిక్షప్త కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో విద్యార్థిని,విద్యార్థులు,గ్రామస్తులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి ఉదయం 11గంటల వరకు పుస్తక నిక్షిప్త కేంద్రం తెరిచి ఉంటుందని శుక్రవారం రోజు సెలవు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోకన్వీనర్ వీరేష్,పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు ఎస్ నాగరాజు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం



**దేవనకొండ,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిమిరాళ్ల గ్రామంలో జరిగిన అలంకొండ వారి వివాహ కార్యక్రమానికి మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి రామకృష్ణ,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెళ్లి వారి విందులో పాల్గొని భోజనం చేశారు. ఈ వివాహ వేడుకల్లో ఆస్పరి ఎంపిపి ఉమాదేవి భర్త సుంకర రామాంజనేయులు,వైసిపి నాయకులు మోహన్‌రెడ్డి,నారాయణరెడ్డి, ఎంపిటిసి రాముడు,మదన్‌మోహన్‌రెడ్డి,తిరుమలేష్ నాయుడు,భాస్కర్ నాయుడు,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**హొళగుంద,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** ఈ నెల 14న ఎమ్మిగనూరులో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆదివారం హొళగుందలో వాల్మీకి ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వాల్మీకి కుల పెద్దలు,యువ నాయకులు మాట్లాడుతూ వాల్మీకులు విద్య,ఉపాధి రాజకీయాల్లో రాణించాలన్నారు. వాల్మీకులు ఏ కుల వృత్తి లేక వెనుకబడి ఉన్నారన్నాని కావున బోయ వాల్మీకులను ఎస్‌టి రిజర్వేషన్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు ఈ పోరాటం ఆగదన్నారు. రాబోయే రోజుల్లో ఏ రాజకీయ పార్టీకి మద్దతు లేకుండ అన్ని స్థానాల్లో వాల్మీకులు పోటీ చేసి మా సత్తా ఏంటో చూపిస్తామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్,టిడిపి మండల మాజీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి,హొళగుంద వైస్ సర్పంచ్ భర్త దొడ్డబసప్ప,వైస్ ఎంపిపి భర్త అనుమప్ప,టిడిపి కాకి సీతయ్య,దిడ్డి వెంకటేష్,సూరన్న,కోగిలతోట వన్నూరప్ప,సింధువళం వెంకటేష్,కృష్ణప్ప,ఎర్రిస్వామి,బాగోడి రాముడు,తోక వెంకటేష్,లక్ష్మన్న,గాదిలింగ,పెద్దహ్యాట వీరేష్ ,రాము,శ్రీరంగ,కోగిలతోట రంగన్న,వీరాంజి,వాల్మీకి మండల యువ నాయకులు దిడ్డి సిద్దప్ప,రారాయి సిద్దు,కోనేరు తిప్పేష్,రాజా సిద్దు,బసవ,పులి,మల్లయ్య,బసవ గంగ,అమ్రేష్, బాగోడి శీను,ఎల్లార్తి మహేష్,వందవాగిలి తిమ్మప్ప,సులువాయి కన్నయ్య, గాదిలింగ,వాల్మీకి కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 40,050 మంది రైతులు ఈకెవైసీ చేయించుకోలేదు

**–వీరికి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ది పొందాలంటే ఈకెవైసీ తప్పనిసరి**
**–జిల్లా వ్యవసాయ అధికారి**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతే ్యక ప్రణాళికలు, పథకాలు ఇసు ్తందని వాటన్నింటిని ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే పథకాలు పొందాలంటే ఈకెవైసీ తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు. వైయస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం నంద్యాల జిల్లాలో మొత్తం అర్హత గల రైతులు 2,22,958 మంది ఉన్నారని ఇందులో 1,82,908 మంది రైతులు మాత్రమే ఈకెవైసీ చేయించుకున్నారని తెలిపారు. ఇంకా మిగిలిన రైతులు 40,050 మంది రైతులు ఈకెవైసీ చేయించుకోలేదన్నారు. ఈకెవైసీ చేయించుకుంటేనే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలకు లబ్దిచేకూరుతుందని తెలిపారు. ఈకెవైసీని వివిధ పద్దతుల్లో చేయించుకోవచ్చన్నారు. రైతులు ఓటిపి పద్దతిలో గానీ, వేలిము ద్ర ద్వారా గానీ చేయించుకోవచ్చు. ఎన్‌పిసిఐ అనగా బ్యాంకు అకౌంటుకు, మొబైల్ నంబరుకు అనుసంధానం కానీ రైతులు పోస్టాఫీసులో రూ.50లు చెల్లించి అకౌంటు ఓపెన్ చేసుకోవచ్చని తెలిపారు. వారికి కూడ ప్రభుత్వం ద్వారా వచ్చే 13వ విపిఎం కిసాన్ లబ్ది వస్తుందని తెలిపారు. అర్హత గల రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోహన్‌రావు తెలిపారు.

# స్టేట్ స్పీడ్ బాల్ అసోషియేసన్ సహాయ కార్యదర్శిగా ఇమ్మానియేల్



**వెలుగోడు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** స్టేట్ స్పీడ్ బాల్ అసోషియేసన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా లిటిల్ ఏంజెల్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఎఫ్.ఇమ్మానియేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గుంటూరులో స్టేట్ స్పీడ్ బాల్ అసోషియేసన్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఇమ్మానియేల్ తెలిపారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హొళగుంద,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పంపాస్వామి,మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,టెంకాయ కొడుతూ,పూలు పెడుతూ,కర్పూరం అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. నగురూరు గ్రామానికి చెందిన భక్తుడు మోకాళ్లతో గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఇంటర్ పరీక్షల ప్రాక్టికల్స్‌పై ప్రిన్సిపాల్స్‌కు ప్రత్యేక సమావేశం

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఈనెల 20వ తేది నుంచి ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులకు 26వ తేది నుంచి ఇంటర్మీడియట్ రెగ్యులర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఇంటర్ బోర్డు ఆర్ఐఓ ఎస్‌విఎస్ గురువయ్యాశెట్టి తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపాల్స్‌కు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు పిజిక్స్, కెమి స్ట్రీ, బాటనీ, జువాలజి సబ్జెక్టులు బోధించే జూనియర్ లెక్చరర్‌లకు ఈనెల 13వ తేదిన టౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఓరియేటేషన్ సమావేశం ఏర్పాటు చేయడమైందని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ అదేశాల మేరకు ఈసమావేశం ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన అతిముఖ్యమైన మెటీరియల్ కూడ ఇవ్వబడునని డిస్ట్రిక్టు ఎగ్జామినేషన్ కన్వీనరు అయిన గురువయ్య శెట్టి తెలిపారు. ఈసమావేశం అత్యంత ప్రాధాన్యత కలిగింది కావునా ఏవరు గైర్హాజరు కాకూడదని ఆయన తెలిపారు.

# కార్మికులకు వేతనాలు పెంచాలని నేడు ధర్నా

**ఆలూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** గ్రీన్ అంబాసిడర్ అయిన స్వచ్ఛ భారత్ కార్మికులకు వేతనాలు పెంచాలని నేడు సిఐటియు ఆద్వర్యంలో జిల్లావ్యాప్తంగా మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ,వార్డులలో స్వచ్ఛభారత్ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొంటు వేతనాలను పెండింగ్‌లో ఉంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని,కార్మికులకు ఇచ్చిన రిక్షాలు పంక్షర్,రిపేరి అయితే వాటి ఖర్చులకు కూడా కార్మికులు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. 2022 జనవరి నుండి కార్మికులకు కేంద్రం రూ.10వేలు పెంచుతామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వేతనాలు పెంచి ప్రతి నెల వేతనాలు సక్రమంగా ఇవ్వాలని నేడు మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కెపి నారాయణస్వామి,షాకీర్,క్రిష్ణ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా పాల్గొన్నారు.



# ప్రపంచంలోని దేశాలన్నీ భారతదేశాన్ని గౌరవిస్తున్నాయి ; కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి

- ప్రధాని తొమ్మిదేళ్ల పరిపాలనలో దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందింది

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ;** ప్రపంచంలోని దేశాలన్నీ భారతదేశాన్ని ఎంతో గౌరవిస్తున్నాయని, దీనికంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధైర్యసాహసాల పరిపాలనేనని బీజేపీ కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి శ్రీదేవ్‌సింహ్ చౌహాన్ అన్నారు. ఆదివారం సా ్థనిక వాసవీ కళ్యాణ మండపంలో ఆదోని అసెంబ్లీ పరిధిలో ఉన్న విద్యావంతుల సదస్సులో విచ్చేసిన ఆయన ముందుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలో కొన్ని దేశాలు ఆర్థిక పరిస్థితి అభివృద్ధి లేక దేశ ప్రధానమంత్రులు పరిపాలన చేతగాక రాజీనామా చేస్తున్నారన్నారు. ఆస్ట్రేలియా, యూకే, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలు దివాళా చెందాయన్నారు. భారతదేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా సబ్సిడి బియ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో భారతదేశంలో హైవేలు, డిజిటల్ ఇండియా, రామ మందిరం తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆదోని రెండో ముంబాయిగా పేరుగాంచిందని, అదే తరహాలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పక్క దేశాలు ఎలా దివాళా చెందినవో, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా దివాళా తీస్తోందన్నారు. ఖనిజ సంపదను దోచేయడం, ఇసుక, మద్యాన్ని అమ్మి, దాని డబ్బుతో పరిపాలన చేస్తున్నారన్నారు. కేవలం ప్రజల కోసం పరిపాలన నడపడంలేదని, డబ్బు, అవినీతి కోసం నడుపుతున్నారని, పేదప్రజలు బాగుపడాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తప్పా అభివృద్ధి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదో తేదీ అయినా కూడా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేయడంలేదని, రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్‌లు కూడా అందించడం లేదన్నారు. ఈ డబ్బు అంతా వాలంటీర్లను పెట్టుకుని వేరే పార్టీ వారిని బెదిరించడం, భయపెట్టడంలాంటి పనులను చేస్తోందన్నారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారిని మేపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఇవ్వాలని, జలజీవన్ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వాలన్నారు. పనికి ఆహారం పథకం నిధులు ప్రతి సంవత్సరం పెంచుతున్నారన్నారు. రూ.60 వేలు ప్రతిఒక్కరికీ ఆదాయం వచ్చేలా చేస్తే కొనుగోలు చేసే శక్తి పెరుగుతుందని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రూ.42 వేల కోట్ల బడ్జెట్‌ను పెట్టి మద్దతు పలికిందన్నారు. గత ప్రభుత్వం ఏపీకి రూ.886 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 రెట్లు ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌ను కేటాయించిందని గుర్తు చేశారు. ఇందులో ప్రత్యేకంగా కర్నూలు జిల్లా అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులను కూడా కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుడు పార్థసారథి, జిల్లల అధ్యక్షుడు రామస్వామి, రాష్ట్ర నాయకులు విట్టా రమేష్, సావిత్రి, ప్రకాష్‌జైన్, మలేకర్ శ్రీనివాస్, దేవేంద్ర, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మా ఇంటికి దారేది..!?

**అధికార మదంతో గోడ అడ్డంగా కట్టారు సరే..**
**మా ఇంటికి దారి చూపండి అంటూ భాదితుడి ఆవేదన..!**

**ఆదోని, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**
చిన్నహరివాణం గ్రామంలో దశాబ్దాల క్రితం నుంచి రోడ్డు సిసి రోడ్డు ఉన్నా అధికార మదంతో గోడ అడ్డంగా కట్టారని భాదితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే చిన్న హరివాణం గ్రామంలో మేకల కాలనీలో నివాసముంటున్న బోయ రమేష్, మరికొందరు దశాబ్దాలుగా అదేవీధిలో నివాసముంటున్నామని రోజు అదే దారిలో తిరుగుతున్నామని, ఏళ్ల క్రితమే ప్రభుత్వం సిసి రోడ్డులు వేసినా అదేవీధిలో నివాసముంటున్న అధికార పార్టీ నాయకులు, పంచాయతీ పెద్దలు, రక్షక భటులు ఏకమై అడ్డగోలుగా మాకు దారి చూపకుండ ఉన్న ఆ ఒక్కదారికి ఆదివారం రోడ్డుకు అడ్డంగా గోడ కడుతుంటే ఇదేం విడ్డూరం మా ఇంటికి దారేదని అడిగితే దౌర్జన్యంగా మాపైనే దాడి చేయడానికి వస్తున్నారని భాదితులు రమేష్ వాపోతున్నారు. ఈ పంచాయతీ పంచాయతీ సెక్రటరీ వద్దకు తీసుకెళితే నేను వారం రోజులు సెలవులో ఉన్నాను..మీ పంచాయతీ మీరే చేసుకోండని అంటే చేసేదేమీలేక కుటుంబ సమేతంగా ఫిర్యాదు చేయడానికి రక్షకభటులను ఆశ్రయించినా ఎస్ఐ అందుబాటులో లేరని అక్కడున్న కానిస్టేబుళ్లు ఇలాంటి పనికిమాలిన పంచాయతీలు చేయడానికేనా మేము ఉండేది మాకు పనిపాటా లేదనుకున్నావా..?గొడవలు జరిగి కొట్లాడుకుంటేనే మేము వచ్చేది అంటూ భాదిత కుటుంబ సభ్యులను నోటికొచ్చినట్లు, నానా బూతులు తిట్టి పంపారని భాదితుడు బోరుమని విలపిస్తున్నాడు. అధికారం ఉంటే సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షేనా అంటూ భాదిత కుటుంబ సభ్యులు న్యాయం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ పంచాయతీ ఏ పంచాయతీ పెద్ద తీర్చి సామాన్యుడికి న్యాయం చేస్తాడో..పాఠకులు వేచిచూడవలసిందే మరి..?



## క్రిమి సంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

- అరవింద్ లాడ్జ్‌లో బస - వాహనంలో ఆత్మహత్య
-ఫిర్యాదు చేయని కుటుంబ సభ్యులు



**మంత్రాలయం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఓ వ్యక్తి క్రిమి స ంహారక మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకపోవండతో పోలీసులు కేసు నమోదు చేయలేదు. వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం హైదరాబద్ పట్టణానికి చెందిన సైదులు(45) అనే వ్యక్తి 12 మంది వ్యక్తులతో మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఓ వాహనానికి డ్రైవర్‌గా వచ్చాడు. ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న అరవింద్ లాడ్జ్‌లో బస చేశారు. అయితే ఆదివారం ఉదయం తాను వచ్చిన వాహనంలోనే క్రిమి సంహాకర మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాహనంలో వచ్చిన వారు గమనించేలోపు మృతి చెందినట్లు గుర్తించారు. మృతి చెందిన వారి కుటు ంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులెవరూ ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## భర్త ఫోన్‌లో మందలించాడని మహిళ ఆత్మహత్య



**బేతంచెర్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణంలోని అనురాధ టాకీస్ సమీపంలో నివాసముంటున్న శాంతిషర్మిల(35)అనే మహిళ కుటుంబ కలహాలతోపాటు భర్త ఫోన్‌లో మంద లించాడని భర్తతో వాదోపవాదాలకు దిగిన ఆమె క్షణికావే శంలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు సిమెంట్ నగర్‌కు చెందిన మద్దిలేటి రెండో వివాహం చేసుకున్న షర్మిలను బేతంచెర్లలో ఉండి జీవనం సాగిస్తున్నారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన మద్దిలేటి ఫోన్‌లో భార్యతో మాట్లాడి మందలించాడని క్షణికావేశంలో శాంతిషర్మిల ఆత్మహత్య చేసుకుందని బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకుని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలలో శవపరీక్ష నిర్వహించినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని హులేబీడు గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన దూద్‌పీరా(26) మృతిచెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు హులేబీడు గ్రామానికి చెందిన దూద్‌పీరా ఆదోనిలో బట్టల దుకాణం నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన చిన్న మోయిద్దీన్‌తో కలిసి వారి ద్విచక్ర వాహనంలో గ్రామానికి వస్తుండగా గ్రామ సమీపంలో ఒక్కసారిగా మేక రోడ్డుకు అడ్డం రావడంతో మేకను తప్పించబోయి అదుపుతప్పి వెనకనున్న మోయిద్దీన్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో దూద్‌పీరా తలకు దెబ్బతగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన చిన్న మోయిద్దీన్‌ను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు వున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడ ఎంతో ముఖ్యం : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
నేటి అధునిక జీవితంలో మానవుడు ఒక యంత్రంలా పనిచేస్తున్నారని అలా కాకుండా ప్రతిపాఠశాలలోను విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల అసక్తి పెరిగే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషిచేయాల్సి న అవసరం ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేరొ ్కన్నారు. ఆదివారం మండలంలోని చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యర్రబోలు పురుశోత్తమ్‌రెడ్డి అధ్వర్యంలో కబడ్డీ క్రీడల పోటీలను ప్రారంభించార. కీ.శే.గ్రామానికి పెద్ద దిక్కుగా వ్యవహారించిన యర్రబోలు సుబ్బారెడ్డి భార్య జయలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలైన కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈసందర్భ ంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు కార్యక్రమాల్లో భాగంగా ప్రతిపాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న గోరుముద్ద పథకాలతో పాటు ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్, బూట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆటల పోటీల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని గెలిచినవారు పొంగిపోకుండా ఓడిన వారు పట్టుదలతో, దృడసంకల్పంతో ఆటలు ఆడి విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈసందర ్భంగా కబడ్డీ అడే క్రీడాకరులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.



## ప్లీజ్... రహదారికి మరమ్మతులు చేపట్టండి



**మిడుతూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ;** మండలంలోని జలకనూరు బాట సమీపంలోని నంద్యాల రహదారిపై మరమ్మతులు చేపట్టాల్సి న అవసరం ఉందని ప్లీజ్ అంటూ ప్రయాణికులు వేడుకుంటున్నారు. గత వారం క్రితం గుంతలమయమైన రహదారిపై సిమెంట్ కంకర వేశారు. అది ఇప్పుడు కంకర తేలి భయానకంగా మారింది. వెంటనే దానిపై తారు వేయకపోవడం వల్ల రాళ్లు తేలాయి. వాహనాల టైర్ల కింద పడిన రాళ్లు బుల్లెట్లలా దూసుకెళ్లి పక్కన వెళ్తున్న వాహనాలపై పడుతున్నాయి. పదునైన కంక కావడంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. గతంలో ఉన్న గుంతల రోడ్డే బాగుండేదని, ఈ కంకర మరింత ప్రమాదకరంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## శివరాత్రి సందర్భంగా.. ప్రత్యేక బస్సు కావాలంటే ఏర్పాటు చేస్తాం

- శ్రీశైలంకు 420 బస్సుల ఏర్పాటు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల సందర్భంగా ఈఏడాది నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి వివిధ ప్రాంతాలకు శ్రీశైలంకు ప్రతే ్యక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసి జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు తెలిపారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ ముఖ్య శైవ క్షేత్రాలైన మహానంది, ఓంకారం, భోగేశ్వరం, యాగంటి, సంగమేశ్వరం, రుద్రకోడూరు క్షేత్రాలకు వెళ్లె భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బస్సులు నడుపుటకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం పుణ్య క్షేత్రానికి ప్రతే ్యకంగా 420 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. శ్రీశైలం వెళ్లుటకు జిల్లా పరిధిలోని తమ గ్రామం నుంచి బస్సుకు సరిపడా ప్రయాణికులు వుంటే వారికి ప్రత్యేక బస్సు కావాలని అడిగితే ఏర్పాటు చేస్తామన్నారు. ఈసదుపాయం నంద్యాల ఆర్టీసి డిపో యందు ప్రజారవాణా అధికారిని సంప్రదించాలని సూచించారు. శివరాత్రరి సందర ్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ప్రయాణికుల క్షేమమే ఆర్టీసి ధే ్యయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో డిపో మేనేజరు గంగాధర్, అసిసె ్టంటు మేనేజర్ మద్దిలేటి నాయుడుతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనా ్నరు.

## జాతీయస్థాయిలో చిత్రలేఖనంలో బంగారు పతకం సాధించిన రూపిణి

**పగిడ్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పాలమర్రి గ్రామానికి చెందిన కె. రూపిణి జాతీయస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు అర్ట్‌టీచర్ శ్రీనివాసులు అదివారం తెలిపారు. కె.రూపిణి నందికొట్కూరులోని సెంటీమేరీస్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతుంది. కోనసీమ చిత్రకళా పరిషత్ అధ్వర్యంలో అమలాపురం జాతీయస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో నందికొట్కూరు సెంటిమేరీస్ స్కూలులో చదువుతున్న కె. రూపిణి బంగారు పతకం సాధించింది. దీంతో సెంటిమేరీ స్కూల్ అధినేతలు కెనడీ, నిర్మలా కెనడీ కె.రూపిణిని అభినందించారు. అదేవిధంగా బంగారు పతకం సాధించిన కె.రూపిణిని పాలమర్రి గ్రామస్తులు అభినందించారు.






## విద్యతో పాటు సాంస్కృతిక.. కార్యక్రమాలు చేపట్టాలి ; సీఐ



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ;** విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరిగి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని త్రీటౌన్ సీఐ శ్రీరాములు అన్నారు. ఆదివారం స్థానిక భాష్యం-02 పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ వినడం మాట్లాడడంతో పాటు దృశ్య రూపం ద్వారా విద్యార్థుల్లో మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. జేడీఓ అనిల్‌కుమార్ మాట్లాడుతూ చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెరుగుతుందన్నారు. ఉత్సాహంతో ఉరకలేస్తున్న భాష్యం విద్యార్థుల ప్రతిభను చూసి అందరూ చప్పట్లు కొడుతూ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజి, హెచ్‌ఎం వాణి, తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో కిలన్‌ను ప్రారంభించిన ఆర్థికశాఖ మంత్రి

**బేతంచెర్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో నూతనంగా ఏర్పాటుచేసిన కిలన్‌ను చైర్మన్ ఎస్.జగత్ రక్షకన్‌తో కలిసి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గత ఏడాది నుండి ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించినప్పటికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కిలన్‌ను పున:ప్రారంభం చేయడం జరిగింది. దీంతో చాలా కాలంగా ఉపాధికి దూరంగా ఉన్న సిమెంట్‌నగర్ వాసులతోపాటు ఫ్యాక్టరీ మాజీ ఉద్యోగులు, కార్మికులు తమ కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వీరితోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి, ముర్తుజావలి, ఖాజా హుస్సేన్, స్థానిక నాయకులు యాకోబ్, కంపెనీ ప్రతినిధులు, ఆర్థిక మంత్రి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ సీతారామచంద్రుడు, గోరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## కేసి కెనాల్‌లో పడిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన యువకులు

**పగిడ్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన నాగ సత్యనారాయణ శనివారం రాత్రి 9గంటల సమయంలో మద్యం సేవించి కేసీ కెనాల్ వెంట నడుతుకుంటూ వస్తు చిమ్మచీకటి కావున కాలు జారి కెసి కెనాల్‌లో పడ్డాడు. గమనించిన స్థానిక యువకులు కేసీ కెనాల్‌లో దుమికారు. వడ్డుకు చేర్చేందుకు సాధ్యంకాకపోవడంతో కేకలు వేశారు. దీంతో సమీపంలో ఉన్నవారు పరుగునవచ్చి తాడువేసి వడ్డుకు చేర్చారు. కేసీలో మునిగి నాళ్ళు తాగడంతో వడ్డుకు చేర్చి నీళ్లుకక్కించి ప్రాణాలను కాపాడారు. ప్రాణాపాయ స్థితి నుంచి ప్రాణాలను కాపాడిని యువకులు మహేష్‌నాయుడు, మధునాయుడు, మధుకర్, మధునాయుడు, బందారు శ్రీనివాసులు, మధునాయుడు, దావూద్‌ఖాన్‌ను పలువురు అభినందించారు.

## ఎన్నికల సంఘం అనుమతి మేరకు నేడు స్పందన కార్యక్రమం

**నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా భారత ఎన్నికల సంఘం అనుమతి మేరకు నంద్యాల పట్టణంలో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ఈనెల 13వ తేది స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అయితే గ్రాడ్యుయేట్‌లు, ఉపాధ్యాయులు, స్థానిక అధికారుల నియోజకవర్గాల ఓటర్లను ప్రభావితం చేసే సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని కలెక్టరు స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి సోమవారం ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని అందరు అధికారులు తప్పనిసరిగా కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు. స్పందన కార్యక్రమం జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టరు పేర్కొన్నారు.

## యధావిధిగా పోలీస్ స్పందన కార్యక్రమం

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరగనున్న స్పందన సోమవారం యధావిధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను అందించవచ్చని తెలిపారు.

## రోళ్లపాడు కేంద్ర పరిధిలో నూతన కంచె నిర్మాణం

**మిడుతూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ;**
మండలంలోని రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్ర పరిధిలోని సరిహద్దుల్లో ఆత్మకూరు అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతనంగా ఇనుప కంచె నిర్మాణం చేపట్టారు. కొత్తగా కంచె నిర్మాణం చేపట్టడం వల్ల వన్యప్రాణుల కదలికలు సెంచరీ పరిధిలోనే ఉండే అవకాశం ఉంటుందని డీఆర్ఓ తాహీర్ చెప్పారు. ఈ కంచె ఏర్పాటు వల్ల కొంతమేరకు వన్యప్రాణులు పొలాల్లో వెళ్లే అవకాశం తగ్గుతుందని డీఆర్ఓ అన్నినరు.



## 11 నుండి 21 వరకు అలంకార దర్శనం మాత్రమే..

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి12, ప్రభాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవరోజు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నుండి వేకువజామునుండే అదిక సంఖ్యాలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తునా ్నరు. భక్తుల సౌకర్యార్థమైన నాలుగు క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం (రూ.200/-)అతిశీఘ్రదర్శనం(రూ.500/-)శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే కంకణాలు దరించి వచ్చిన పాదయాత్ర భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయబడింది. ఆలయ ఉత్తర బాగంలో గల చంద్రవతి కల్యాణమండపం నుంచి శివదీక్షా భక్తుల క్యూలైన్ ప్రారంబం అవుతుంది. బ్రహ్మోత్సవాల రద్ది కారణంగా భక్తులందరికి కూడా 11 వ తేది నుండి 21 వ తేది వరకు స్వామివార్ల అంలకారం దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడుతుంది. అదే విధంగా 11 వ తేది నుండి 15 వ తేది వరకు జ్యోతిర్ముడి కలిగిఉన్న శివదీక్షా భక్తులకు నిర్దిష్టవేళలో మాత్రమే స్వామివార్ల ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుచున్నది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించబడ్డాయి. దేవస్థానం ఆదికారులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



**క్యూలైన్లలో అల్పాహారం:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా క్యూకాంప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఉదయం వేళలలో పాలు కూడా అందజేయబడ్డాయి.

**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి 03.30 గంటల వరకు అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి .అలాగే సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతున్నాయి.

**శివదీక్షా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు:** శివదీక్షా భక్తుల ప్రత్యేక క్యూలైన్ చంద్రవతి కల్యాణమండపం నుంచి ప్రారంభమవుతుంది. పాతళగంగ మార్గము లోని శివదీక్షా శిబిరాలలో 15రోజుల పాటు అనగా పిబ్రవరి 9 వ తేది నుండి జ్యోతిర్ముడి సమర్పణకు ఏర్పాటు చేయబడ్డాయి. 23 వరకు దీక్షా భక్తులు జ్యోతిర్ముడిని సమర్పించవచ్చు.

**లడ్డుప్రసాదాలు:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేయబడ్డాయి. మొత్తం 15 కౌంటర్లు ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి. రద్దీని బట్టి మరో 5 అదనపు కౌంటర్లు కూడా ఏర్పాటు చేయబడు తున్నాయి.

